# తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్
## పత్రికా ప్రకటన

తేదీ: 24.06.2026

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న ఫౌండేషన్, స్పోర్ట్స్ మరియు డిస్ట్రిక్ట్ COEలలో (Centres of Excellence) IIT-JEE, NEET, CMA-CLAT మరియు UPSC కోర్సులకు శిక్షణ ఇవ్వడానికి అర్హత, అనుభవం కలిగిన నిపుణులైన బోధకుల నుండి తాత్కాలిక (గౌరవ వేతనం) ప్రాతిపదికన పనిచేయుటకు దరఖాస్తులు కోరబడుతున్నాయి.

ఎంపికైన అభ్యర్థులు కేటాయించిన కళాశాలల్లో ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఫౌండేషన్, స్పోర్ట్స్ మరియు డిస్ట్రిక్ట్ COEల పూర్తి జాబితాను సొసైటీ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచడం జరిగింది.

ఖాళీల వివరాలు:

| S. No | Type of faculty | Mat | Phy | Chem | Bot | Zoo | CMA | CLAT | UPSC | TOTAL |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | ఫౌండేషన్ & స్పోర్ట్స్ COEలు (గంటకు రూ. 650/-) | 11 | 6 | 5 | 6 | 7 | 5 | 4 | 6 | **50** |
| 2 | డిస్ట్రిక్ట్ COEలు (గంటకు రూ. 250/-) | 10 | 12 | 10 | 16 | 19 | 0 | 0 | 0 | **67** |
| | **TOTAL** | **21** | **18** | **15** | **22** | **26** | **5** | **4** | **6** | **117** |

- **CMA ఫౌండేషన్ సబ్జెక్టుల వివరాలు (మొత్తం 5):** అకౌంటింగ్-1, ఎకనామిక్స్-1, బిజినెస్ మ్యాథ్స్-1, ఫండమెంటల్స్ ఆఫ్ లాస్-2.
- **CLAT సబ్జెక్టుల వివరాలు (మొత్తం 4):** లీగల్ రీజనింగ్-1, లాజికల్ రీజనింగ్-1, క్వాంటిటేటివ్ టెక్నిక్స్-1, ఇంగ్లీష్-1
- **UPSC సబ్జెక్టుల వివరాలు (మొత్తం 6):** పొలిటికల్ సైన్స్-1, హిస్టరీ-1, జియాలజీ-1, ఎకనామిక్స్-1, మ్యాథ్స్-1, లైఫ్ సైన్స్-1.

విద్యార్హతలు మరియు అనుభవం:

**1. JEE & NEET సబ్జెక్ట్ నిపుణులు:**
- సబ్జెక్టులు: గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, వృక్ష శాస్త్రం, జంతు శాస్త్రం.
- విద్యార్హత: సంబంధిత సబ్జెక్టులో M.Sc (ఏదైనా ఒక గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి కనీసం ఫస్ట్ డివిజన్ ఉత్తీర్ణత ఉండాలి).
- అనుభవం: JEE (Mains & Advanced) / NEET బోధనలో కనీసం 5 సంవత్సరాల అనుభవం ఉండాలి.

**2. CMA, CLAT & UPSC నిపుణులు:**

- **CMA సబ్జెక్టులు & అర్హత:** అకౌంటింగ్ (M.Com/MBA), ఎకనామిక్స్ (M.A. Eco/MBA), బిజినెస్ మ్యాథ్స్ (M.Sc Maths/MBA), ఫండమెంటల్స్ ఆఫ్ లాస్ (LLB/MBA). (అనుభవం: CMA బోధనలో కనీసం 5 ఏళ్లు).
- **CLAT సబ్జెక్టులు & అర్హత:** లీగల్ రీజనింగ్ (LLB/LLM), లాజికల్ రీజనింగ్ & క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (M.Sc Maths), జనరల్ ఇంగ్లీష్ (M.A English). (అనుభవం: CLAT బోధనలో కనీసం 5 ఏళ్లు).

- **UPSC సబ్జెక్టులు & అర్హత:** పొలిటికల్ సైన్స్, హిస్టరీ, జియాలజీ, ఎకనామిక్స్ (సంబంధిత సబ్జెక్టులో M.A), మ్యాథ్స్ (M.Sc), లైఫ్ సైన్స్ (PG in any Life Science). (అనుభవం: UPSC బోధనలో కనీసం 03 ఏళ్లు).

ఎంపిక విధానం:

- సొసైటీ వెబ్సైటులో నుండి అప్లికేషన్ ఫారం ను డౌన్లోడ్ చేసుకొని, ఫారం ను నింపాలి. ఆలా నింపిన ఫారం ని తగిన పత్రాలను జత చేసి స్టేట్ ఆఫీసర్ ఆఫీస్ లో సమర్పించాలి.
- దరఖాస్తు గడువు ముగిసిన తర్వాత వచ్చిన దరఖాస్తులను సబ్జెక్టుల వారీగా పరిశీలించి, అర్హులైన వారికి **12.07.2026** న రాత పరీక్ష నిర్వహిస్తారు.
- రాత పరీక్షలో సాధించిన ప్రతిభ (మెరిట్) ఆధారంగా 1:2 నిష్పత్తిలో అభ్యర్థులను ఫౌండేషన్, స్పోర్ట్స్ మరియు డిస్ట్రిక్ట్ COEలకు విడివిడిగా ఇంటర్వ్యూ మరియు డెమోలకు పిలవడం జరుగుతుంది.
- డిస్ట్రిక్ట్ COE లు ఎంచుకున్న వారికీ ప్రశ్న పత్రము వేరుగా ఉంటుంది.
- ఫౌండేషన్, స్పోర్ట్స్ COE లు ఎంచుకున్న వారికీ ప్రశ్న పత్రము వేరుగా ఉంటుంది.

దరఖాస్తు చేయు విధానం:

తగిన అర్హతలు గల అభ్యర్థులు సొసైటీ వెబ్సైట్లో అందుబాటులో ఉన్న కళాశాలల వివరాలను చూసుకుని, అప్లికేషన్ ఫారం ను డౌన్లోడ్ చేసుకొని, దరఖాస్తు ఫారమ్ను పూర్తి చేయాలి. పూరించిన దరఖాస్తులను **25.06.2026** నుండి **30.06.2026** లోగా "స్టేట్ ఆఫీస్, సరూర్నగర్, నందు స్వయంగా సమర్పించవలసి ఉంటుంది. సెలవు రోజు కూడా దరఖాస్తులు స్వీకరించబడును.

స్టేట్ ఆఫీస్ అడ్రస్:

ది స్టేట్ ఆఫీసర్, TGSWREI సొసైటీ, H.No.13-23-16, శ్రీరాంనగర్, Opp: చైతన్యపురి మెట్రో స్టేషన్, పిల్లర్ నెంబర్: 1570 (నవతా ట్రాన్స్పోర్ట్ లైన్), సరూర్నగర్, రంగారెడ్డి జిల్లా, PIN – 500060.

గౌరవ వేతన వివరాలు:

- డిస్ట్రిక్ట్ **COE**లు: గంటకు రూ. **250/-** చొప్పున (నెలకు గరిష్టంగా రూ. 32,500/- మించకుండా).
- ఫౌండేషన్ **&** స్పోర్ట్స్ **COE**లు: గంటకు రూ. 650/- చొప్పున (రోజుకు గరిష్టంగా 7.5 గంటల వరకు).

ముఖ్య గమనిక:

- అభ్యర్థులు తాము ఏ పోస్టుకు (డిస్ట్రిక్ట్ COE / ఫౌండేషన్ COE / స్పోర్ట్స్ COE) దరఖాస్తు చేసుకుంటున్నారో అప్లికేషన్లో స్పష్టంగా పేర్కొనాలి.
- ఈ నియామకాలు కేవలం తాత్కాలిక (గౌరవ వేతన) ప్రాతిపదికన మాత్రమే ఉంటాయి. ముందస్తు సమాచారం లేకుండా ఎప్పుడైనా వీరి సేవలను నిలిపివేయవచ్చు. అవసరాన్ని బట్టి ఖాళీల సంఖ్య పెరగవచ్చు లేదా తగ్గవచ్చు.
- అధికారిక వెబ్సైట్: https://tgswreis.telangana.gov.in/
- హెల్ప్లైన్ నంబర్: 040 2300 5100

24/06/2026

**Joint Secretary (Acad)**
**TGSWREIS**

Sd/-
కార్యదర్శి